# 28 August 2018 Current Affairs:

## 'వియత్నాంలో విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ Jaipur కృత్రిమ కాళ్ల శిబిరం:

వియత్నాం పర్యటనలో ఉన్న భారత విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ ఈ రోజు జయపుర కృత్రిమ కాళ్ల శిబిరాన్ని ప్రారంభించారు. అలాగే, భారత్ ఉచితంగా ఇస్తోన్న వీటిని అందుకుంటోన్న 500 మంది లబ్ధిదారులను ఆమె కలిశారు.

## కేరళ కోసం సుప్రీం జడ్జీల గానం:

కేరళ బాధితుల కోసం, విరాళాల సేకరణకు కోసం ఇద్దరు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు స్వయంగా పాటలు పాడారు. జస్టిస్. కురియన్ జోసెఫ్, జస్టిస్. కె.ఎం.జోసెఫ్‌లు దిల్లీ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో విడివిడిగా పాడారు. ఈ న్యాయమూర్తులిద్దరూ కూడా కేరళకు చెందిన వారే. మత్స్యకారుడి జీవితాన్ని కళ్లకు కట్టే 'అమరం' అనే మలయాళచిత్రంలోని పాటను జస్టిస్ కె.ఎం. జోసెఫ్ ఆలపించారు. అనంతరం 'We Shall Over Come Some Day'' అనే పాటను జస్టిస్ కురియన్ జోసెఫ్, సినీ నేపథ్యగాయకుడు మోహిత్ చౌహాన్‌లు కలిసి పాడారు. అటార్నీజనరల్ కె.కె. వేణుగోపాల్ రూ.కోటిని విరాళంగా ఇచ్చారు

## సింధు జలాలపై భారత్-పాక్‌ల చర్చలు రేపు:

ఇస్లామాబాద్: సింధు జలాల ఒప్పందంపై భారత్- పాకిస్థాన్‌ల మధ్య బుధవారం (29th August) లాహోర్‌లో చర్చలు జరగనున్నాయి. ఇమ్రాన్ ఖాన్ పాక్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత జరగనున్న తొలి అధికారిక చర్చలు ఇవే కానుండడం గమనార్హం. శాశ్వత ఇండస్ కమిషన్ భారత్ కమిషనర్ పి.కె.సక్సేనా, పాకిస్థాన్ కమిషనర్ సయ్యద్ మెహర్ అలీ షాలు ఈ చర్చల్లో పాల్గొంటారు. గత మార్చిలో దిల్లీలో రెండు దేశాల ప్రతినిధులు సమావేశమయి చర్చలు జరిపారు. సింధు జలాల పంపిణీపై 1960లో కుదిరిన ఒప్పందంలోని అంశాలను అమలు తీరుపై ఇరు దేశాలూ ఏటా రెండు సార్లు సమావేశమయి సమీక్ష జరపాల్సి ఉంటుంది.

## తెలుగు సహా మూడు భాషల్లో సమాచారం:

పోషణ్ అభియాన్ కింద పోషకాహారానికి సంబంధించిన సందేహాల నివృత్తి కోసం కేంద్రం టోల్ ఫ్రీ నంబరు 14408 ని ప్రారంభించింది. దేశవ్యాప్తంగా ఆరేళ్లలోపు వయస్సున్న పిల్లల్లో ప్రస్తుతం 38.4 శాతం మంది పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. వీరి సంఖ్యను 2022

సంవత్సరానికల్లా 25 శాతానికి తగ్గించడమే లక్ష్యంగా ఈ టోల్ ఫ్రీ నంబరును ప్రారంభించారు. ఈ నంబరు ద్వారా తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో సమాచారం అందించనున్నారు.

## 'స్మార్ట్ వైఫై' గోల్డెన్ ట్రీ:

Tamilnadu రాష్ట్రంలో తొలిసారిగా 'స్మార్ట్ వైఫై' సదుపాయంతో కోయంబత్తూర్ కార్పొరేషన్ ఏర్పాటుచేసిన గోల్డన్ ట్రీని 26th August నుంచి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. కోవై కార్పొరేషన్ పరిధిలో స్మార్ట్ సిటీ పథకంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రజలు ఇంటర్నెట్ సేవలను వినియోగించుకొనేలా వావూసీ మైదానంలో వైఫై సదుపాయం కోసం గోల్డన్ ట్రీ ఏర్పాటుచేశారు.

## డీఎంకే పార్టీ అధ్యక్షుడిగా ఎంకే స్టాలిన్:

డీఎంకే పార్టీ అధ్యక్షుడిగా ఎంకే స్టాలిన్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. 1949లో డీఎంకే పార్టీని స్థాపించారు. యాభైయేళ్లపాటు ఆ పదవిలో వున్న కరుణానిధి.. గత 8వ తేదీన కన్నుమూయడంతో అధ్యక్ష స్థానం ఖాళీ అయింది. ఆ పదవిని నేడు స్టాలిన్ భర్తీ చేశారు. దాంతో 69 ఏళ్ల డీఎంకే పార్టీకి 66 ఏళ్ల స్టాలిన్ 2వ అధ్యక్షుడిగా పదవీబాధ్యతలు స్వీకరించనట్లు అయింది.

## Telangana Current Affairs:

## సెప్టెంబరు 3 నుంచి ధరణి:

## ఆన్‌లైన్‌లోనే భూమి రికార్డులు..ఎవరైనా పరిశీలించే అవకాశం:

సమీకృత భూ రికార్డుల యాజమాన్య విధానం (ధరణి) సెప్టెంబరు 3 నుంచి అమలులోకి రానుంది. 5 మండలాల్లో ప్రయోగాత్మకంగా ధరణి వెబ్‌సైట్‌లోనే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు చేయనున్నారు. సెప్టెంబరు 2కల్లా తహసీల్దార్ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్లు, విరాసత్‌లు పూర్తి చేయాలని ఆదేశాలిచ్చారు. 3 నుంచి మ్యుటేషన్లకు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు

చేసుకోవచ్చు. 'మాభూమి' వెబ్‌సైట్‌లాగే ఇందులోనూ భూమి రికార్డులను తెలుసుకోవచ్చు. అభ్యంతరాలు సమర్పించవచ్చు. పహాణీ, గ్రామ మ్యాపు అందుబాటులో ఉంటాయి. ఆధార్ లేదా సర్వే, ఖాతా నంబరు నమోదు చేయగానే భూమి రికార్డుల సమాచారం కళ్ల ముందుంటుంది.

## ఒకేసారి 324 ట్రైనీ సివిల్ సర్వెంట్లకు శిక్షణ.. MCRHRD రికార్డు:

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) పరీక్షలో అర్హత సాధించిన ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్, ఐఈఎస్‌ల కోసం ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడూన్ జిల్లాలోని ముస్సోరిలో లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ (ఎల్బీఎస్ఎన్ఏఏ)ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కేంద్రం ప్రారంభించిన 1959 నుంచి యుపీఎస్సీలో ఎంపికైన వారందరికీ శిక్షణ అక్కడే ఇస్తుండటంతో దేశ అత్యున్నత ఉద్యోగుల శిక్షణకు ముస్సోరి ఏకైక కేంద్రంగా మారింది. కాని పరిస్థితి మారుతోంది. ముస్సోరికి హైదరాబాద్ ప్రత్యామ్నాయంగా మారింది. దాదాపు గత 6 దశాబ్దాల ముస్సోరి చరిత్రలో తొలిసారిగా ఆ ప్రాంతం బయట 324 మంది శిక్షణ పొందుతున్నారు. దీనికి హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీ) వేదికవ్వడం గమనార్హం.

## AP Current Affairs:

### 18 మందికి తెలుగు భాషా విశిష్ట పురస్కారాలు:

గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా ఏటా ప్రకటించే తెలుగు భాషా విశిష్ట పురస్కారాలకు తెలుగు భాషా సాంస్కృతిక శాఖ 18 మందిని ఎంపిక చేసింది. 28th August ఈ జాబితాను అధికారికంగా ప్రకటించనుంది. పురస్కారానికి ఎంపికైన వారిలో 'ఈనాడు' పాత్రికేయ పాఠశాల ప్రిన్సిపల్ ఎం.నాగేశ్వరరావుతో పాటు డాక్టర్ దానియేల్ నాజర్స్(ఫ్రాన్స్), గారపాటి ఉమామహేశ్వరరావు(ప్రకాశం), నాగసూరి వేణుగోపాల్(అనంతపురం), ఆదినారాయణ(మారిషస్), జె.సత్యవాణి(విశాఖపట్నం), రహమొద్దీన్ షేక్ తదితరులు ఉన్నట్లు తెలిసింది. గిడుగు రామ్మూర్తి జయంతి ఆగస్టు 29 ని "తెలుగు భాషా దినోత్సవం"గా జరుపుకుంటున్నాము

### గుంటూరు జిల్లా ప్రవాస వైద్యులు కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించారు:

గుంటూరు జిల్లా బాపట్లకు చెందిన ప్రవాస వైద్యులు తేజానంద్ గౌతమ్ మూల్పూరు, విజయ చెన్నుపాటి దంపతులు ఆఫ్రికాలోని కిలిమంజారో పర్వతాన్ని August 27 అధిరోహించారు. అమెరికాలో నరాల వైద్య నిపుణులుగా పనిచేస్తున్న వీరు సాహసయాత్రలో భాగంగా ఈ నెల 25న

పర్వతారోహణ ప్రారంభించారు. అమెరికా, ఏపీకి చెందిన నలుగురు స్నేహితులతో కలిసి పర్వతాన్ని విజయవంతంగా ఎక్కారు.

**రూ.500 కోట్లతో నిఘా కెమెరాల తయారీ పరిశ్రమ:**

**AP** ముఖ్యమంత్రి చంద్రబాబు ముంబయి పర్యటన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు కీలక ఒప్పందాలు చేసుకుంది. రాష్ట్రంలో 25 ఎకరాల్లో రూ.500 కోట్ల పెట్టుబడితో నిఘా కెమెరాల తయారీ కేంద్రం ఏర్పాటుకు హిక్‌విజన్ ఇండియా సంస్థతో ఒప్పందం చేసుకుంది. తిరుపతి సమీపంలో యూనిట్ ఏర్పాటుచేసే అవకాశం ఉంది. ఈ పరిశ్రమలో ప్రత్యక్షంగా, పరోక్షంగా వెయ్యిమందికి ఉపాధి లభిస్తుంది.

**ఏడీబీ ఆమోదంతో రెండో విడతకు ప్రభుత్వం అనుమతి:**

విశాఖపట్నం- చెన్నై పారిశ్రామిక Corridor లో (వీసీఐసీ) రెండో విడతగా రూ.2505.56 కోట్లతో అంకుర ప్రాంతాన్ని (స్టార్టప్ ఏరియా) అభివృద్ధి చేయనున్నారు. ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) ఉపాధ్యక్షుడు వెంకైజాంగ్ ఇటీవల అమరావతికి వచ్చి వీసీఐసీలో మొదటి విడత చేపట్టిన వివిధ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రెండో విడత ప్రతిపాదిత పనులపై ఆమోదం తెలపడంతో ప్రభుత్వం తదుపరి చర్యలు చేపట్టింది. ఈ నడవాలో విశాఖపట్నం, చిత్తూరుతోపాటు మచిలీపట్నం, దొనకొండ నోడ్‌లను ప్రతిపాదించారు.

**జావెలిన్ త్రోలో స్వర్ణం గెలుచున్న నీరజ్ చోప్రా:**

వరల్డ్ జూనియర్ చాంపియన్, కామన్వెల్త్ క్రీడల్లో స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా తనపై ఉన్న అంచనాలను నిలబెట్టుకున్నాడు. తొలిసారి పాల్గొంటున్న ఆసియా క్రీడల్లో ఈ జావెలిన్ త్రోయర్ పసిడి పతకంతో మెరిశాడు. ఈ ఘనత సాధించిన తొలి భారత అథ్లెట్‌గా రికార్డు సృష్టించాడు.

**PV సింధు కు రజతం:**

ఆసియా క్రీడల బ్యాడ్మింటన్ చరిత్రలో ఫైనల్‌కు చేరిన తొలి భారత ప్లేయర్‌గా రికార్డులకెక్కిన పీవీ సింధు.. ఫైనల్ పోరులో తడబడింది. మంగళవారం జరిగిన మహిళల సింగిల్స్ తుది పోరులో ప్రపంచ మూడో ర్యాంకర్ సింధు 13-21, 16-21 తేడాతో వరల్డ్ నంబర్ వన్ క్రీడాకారిణి తై జు యింగ్(చైనీస్ తైపీ) చేతిలో ఓటమి పాలై రన్నరప్‌గా సరిపెట్టుకుంది. ఆద్యంతం ఏకపక్షంగా సాగిన పోరులో సింధు పూర్తిస్థాయి ఆటను కనబరచడంలో విఫలమైంది. ఫలితంగా సింధు రజతంతోనే

సంతృప్తి పడింది. ఏషియాడ్‌లో రెండు వ్యక్తిగత పతకాలు గెలుచుకోవడం కూడా ఇదే మొదటిసారి. సెమీఫైనల్ పోరులో భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ కాంస్యం.

## ధరుణ్ అయ్యసామి కు  రజత పతకం:

పురుషుల 400 మీటర్ల హర్డిల్స్‌లో ధరుణ్ అయ్యసామి 48.96 సెకన్లతో కొత్త జాతీయ రికార్డుతో రజత పతకం గెలుపొందాడు. 21 ఏళ్ల తమిళనాడు అథ్లెట్ అయ్యసామి గత జాతీయ రికార్డు 49.45 సె.లను మార్చిలో జరిగిన ఫెడరేషన్ కప్‌లో నమోదు చేశాడు. 2010 ఆసియా క్రీడల్లో జోసెఫ్ అబ్రహం తర్వాత 400 మీటర్ల హర్డిల్స్‌లో భారత్‌కు లభించిన తొలి పతకమిది.

## సుధాసింగ్‌కు రజతం..

మహిళల 3వేల మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో సుధాసింగ్ 9ని.40.03సె.లలో రజత పతకం సాధించింది. 2010 ఆసియా క్రీడల్లో ఇదే ఈవెంట్‌లో స్వర్ణం సాధించిన సుధ.



## నీనా వరకిల్ కు రజతం:

మహిళల లాంగ్‌జంప్‌లో నీనా వరకిల్ రజతపతకం చేజిక్కించుకుంది.

**పతకాల పట్టిక**

| స్థానం | దేశం | స్వ | ర | కాం | మొ |
|---|---|---|---|---|---|
| 1 | చైనా | 86 | 62 | 43 | 191 |
| 2 | జపాన్ | 43 | 36 | 57 | 136 |
| 3 | ద. కొరియా | 28 | 36 | 42 | 106 |
| 4 | ఇండోనేషియా | 22 | 15 | 27 | 64 |
| 5 | ఇరాన్ | 17 | 15 | 15 | 47 |
| 6 | చైనీస్ తైపీ | 12 | 12 | 17 | 41 |
| 7 | ఉ. కొరియా | 12 | 6 | 7 | 25 |
| 8 | థాయ్‌లాండ్ | 9 | 10 | 33 | 52 |
| 9 | భారత్ | 8 | 13 | 20 | 41 |
| 10 | కజకిస్తాన్ | 7 | 8 | 28 | 43 |

స్వ-స్వర్ణం, ర-రజతం, కాం-కాంస్యం, మొ-మొత్తం


7 MONTHS CURRENT AFFAIRS MAGAZINE(2018)
FLAT
40%
OFF
JAN-JUL 2018 CURRENT AFFAIRS
DETAILED ARTICLES ON IMPORTANT ISSUES
1100 PRACTICE BITS
USEFUL FOR SI, CONSTABLE, GR-I,GR-II, VRO
WWW.VYOMABOOKS.COM